SPANDANA COMPETITIONS CURRENT AFFAIRS

స్పందన కాంపిటేషన్స్

# కరెంట్ అఫైర్స్

## జనరల్ నాలెడ్జ్

సంపుటి - 3 సంచిక -10 మే - 2015

## అన్ని పోటీ పరీక్షలకు ప్రత్యేకం





నరేంద్రమోడీ 3 దేశాల పర్యటన






2015 ప్రపంచకప్ విజేత ఆస్ట్రేలియా












ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి





లేటెస్ట్ కరెంట్ అఫైర్స్ 100 బిట్స్

ఈ సంచికలో : రాష్ట్రీయం, జాతీయం, అంతర్జాతీయం, క్రీడలు
వార్తల్లో వ్యక్తులు, అవార్డులు, ఎకానమీ, సైన్స్అండ్ టెక్నాలజీ
మొదలైన ఎన్నో వివరాలతో కూడిన ఈ పుస్తకం

**100% కాంపిటేటివ్ పరీక్షలకు ఉపయోగం**

*Useful for DSC, SI, Constable,VRA, VRO, APPSC ... etc*

లేటెస్ట్ కరెంట్ అఫైర్స్ 100 బిట్స్

# ఆంధ్ర రాష్ట్ర బడ్జెట్




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2015-16 సం॥కుగాను ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు మార్చి 12న 1,13,049 కోట్ల వ్యయాన్ని ప్రతిపాదిస్తూ శాసనసభలో ప్రవేశపెట్టారు. ఆయన బడ్జెట్ ప్రవేశపెట్టడం ఎనిమిదోసారి. అందులో 78,637 కోట్లు ప్రణాళికేతర వ్యయంగాను, 34,412 కోట్లు ప్రణాళిక వ్యయంగాను అంచనావేశారు. రెవన్యూ లోటు 7,300 కోట్లుగాను, ఆర్థిక లోటు 17,584కోట్లుగాను, రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో ఆర్థికలోటు 3శాతంగాను, రెవన్యూలోటు 1.2శాతం గాను అంచనా వేశారు. 2014-15 సం॥కి సవరించిన అంచనాల ప్రకారం 14,242 కోట్ల రెవెన్యూలోటు కనిపిస్తుందని, మొత్తం రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో ఆర్థిక లోటు 20,320 కోట్లుగా ఉంటుందని, ఇది రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 3.88శాతమని ఆర్థికమంత్రి తెలిపారు. 64పేజీల బడ్జెట్ ప్రసంగాన్ని గంటా 55నిమిషాల్లో పూర్తిచేశారు. కొత్త పథకాలు గాని, కొత్త పన్నులుగాని ఏమీలేవు. బీసీ సంక్షేమానికి, సాగునీటి రంగానికి గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. నవ్యాంధ్ర నూతన రాజధానికి 3,168 కోట్లను ప్రతిపాదించారు. ఈ బడ్జెట్ రానున్న కాలంలో శీఘ్రగతిని రాష్ట్రం ముందంజవేయడానికి, కొత్త రాష్ట్రాన్ని సువ్యవస్థితంగా నిర్మించడానికి దారి చూపుతుందని భావిస్తున్నట్లు ప్రకటించారు.

* ఆర్థికలోటు 3శాతం
* రెవన్యూ లోటు 1.24శాతం
* సాగునీటి రంగానికి 5,258 కోట్లు
* సాంఘిక సంక్షేమానికి 2,123 కోట్లు
* గిరిజన సంక్షేమానికి 993కోట్లు
* బీసీల సంక్షేమానికి 3,231 కోట్లు
* మైనార్టీ సంక్షేమం 379కోట్లు
* స్త్రీ, శిశు సంక్షేమానికి 1080 కోట్లు
* వికలాంగుల సంక్షేమం కు 81కోట్లు
* చేనేత, జౌళి రంగానికి 46కోట్లు
* గృహ నిర్మాణం 897 కోట్లు
* ఎస్సీ సబ్ ప్లాన్ కోసం 2123 కోట్లు
* గిరిపుత్ర కళ్యాణ పథకం, ఎస్సీలకు 60శాతం సబ్సిడీ తో రుణాలు
* ఉన్నత విద్య 3049 కోట్లు
* ఇంటర్ విద్య 585 కోట్లు
* పాఠశాల విద్య 14,962 కోట్లు
* పంచాయతీ రాజ్ 3296 కోట్లు
* సైన్స్ అండ్ టెక్నాలజీ 280 కోట్లు
* గ్రామీణ నీటి సరఫరా 881 కోట్లు
* గ్రామీణాభివృద్ధికి 8212 కోట్లు
* పట్టణాభివృద్ధి 3168 కోట్లు
* రెవెన్యూ శాఖ 1429 కోట్లు
* దేవాదాయ శాఖకు 200 కోట్లు
* శాంతి భద్రతకు 4062 కోట్లు
* పర్యాటక రంగానికి 330 కోట్లు
* రవాణా శాఖకు 122 కోట్లు
* స్కిల్ డెవలప్‌మెంట్‌కు 360 కోట్లు
* ఐటీ రంగానికి 370కోట్లు
* ఆరోగ్య శాఖకు 5,728 కోట్లు
* గనులకు 27 కోట్లు
* గృహ నిర్మాణానికి 897కోట్లు
* గోదావరి పుష్కరాలకు అన్ని శాఖల నుండి 1360 కోట్లు
* పోలీస్ సంక్షేమానికి 40కోట్లు

Continued.... 25th page

# విషయ సూచిక

ఆంధ్రరాష్ట్ర బడ్జెట్ ....2

కరెంట్ అఫైర్స్ బిట్స్ ....4

అంతర్జాతీయం .... 7

నరేంద్రమోడీ మూడు దేశాల పర్యటన .... 9

జాతీయం .... 10

ఏపీ రౌండప్ .... 12

తెలంగాణ రౌండప్ .... 13

అవార్డులు, పురస్కారాలు .... 14

క్రీడలు .... 16

వార్తల్లోవ్యక్తులు .... 18

సైన్స్ అండ్ టెక్నాలజీ .... 20

ఎకానమీ .... 23

వ్యవసాయ బడ్జెట్ .... 28

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ..... 29



వివిధ మత సిద్ధాంతాలను సమన్వయం చేయడమే హిందువు లక్షణం. అతడు ఆధునిక భావాలను ఏమాత్రం ద్వేషించడు. వ్యతిరేకించడు. కానీ వాటిని లీనం చేసుకునే ప్రయత్నం చేస్తాడు.

---

ఈ లోకంలో శ్రేయస్సును చేకూర్చే మార్గం ఎంతో నిటారుగా ఉంటూ అత్యంత దుర్గమమైంది. ఇందులో ఎంతోమంది విజయం సాధించడం అద్భుతమైన, మరెంతో మంది దిగజారడంలో ఆశ్చర్యం లేదు.

---

దేశంలోని ప్రతి ఇంటినీ ధర్మసత్రంగా మార్చవచ్చు. నేలనంతటినీ ఆసుపత్రులతో నింపవచ్చు. కానీ మనిషి నడవడి మారనంతవరకు అతడి దు:ఖం సమసిపోదు.

# లేటెస్ట్ కరెంట్ అఫైర్స్ 2014

## ఆబ్జెక్టివ్ టైప్ బిట్స్

1. అమెరికాలో భారత రాయబారిగా మార్చి 8న ఎవరు నియమితులయ్యారు - అరుణ్‌సింగ్
2. అమెరికా కన్సల్టెన్సీ సంస్థ మెర్సర్ విడుదల చేసిన ప్రపంచవ్యాప్తంగా నివాసయోగ్యమైన నగరాల జాబితాలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది - హైదరాబాద్
3. ప్రపంచంలో తొలిసారిగా పూర్తిగా ఎలక్ట్రిక్‌తో పనిచేసే కమ్యూనికేషన్ ఉపగ్రహాలను మార్చి 1న ఎక్కడ నుండి ప్రయోగించారు - కాలిఫోర్నియాలోని కేప్ కెనరావల్ నుండి
4. ఇటీవల రాజీనామా చేసిన కేంద్రమంత్రి - రావు సాహెబ్ దాదారావు దాన్వే
5. ముస్లింలకు విద్యాసంస్థల్లో కల్పించిన 5శాతం రిజర్వేషన్లను ఏ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది - మహారాష్ట్ర
6. 2014సం॥కి ప్రతిష్టాత్మక సరస్వతీ సమ్మాన్ అవార్డు ఎవరికి లభించింది - వీరప్ప మొయిలీ
7. సాహిత్య అకాడమీ ఫెలో పురస్కారం ఎవరికి లభించింది - సి.నారాయణరెడ్డి
8. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే 'ఇండియా పర్‌స్పెక్టివ్స్' మ్యాగజీన్‌ను 2015 ఫిబ్రవరిలో భారత విదేశాంగమంత్రి సుష్మాస్వరాజ్ ఏ భాషలో ఆవిష్కరించారు - చైనీస్
9. 2015 పౌరసత్వ సవరణ బిల్లును లోక్‌సభ ఎపుడు ఆమోదించింది - మార్చి2
10. ఇటీవల 'సెరెస్' అనే మరుగుజ్జు గ్రహానికి చేరువైన అమెరికా వ్యోమనౌక ఏది - డాన్
11. మెదక్ జిల్లా సదాశివ పేట మండలం మద్దికుంట శివారులో ఏ సంస్థకు చెందిన సహజ వాయువు పైప్‌లైన్‌కు ప్రమాదం సంభవించింది - రిలయన్స్
12. 2015 మార్చి 12న ఏ దేశ పార్లమెంట్‌ను ఉద్దేశించి మోడీ ప్రసంగించారు - మారిషస్
13. సెలబ్రిటీ క్రికెట్ లీగ్-5 టైటిల్ విజేతగా ఏ జట్టు నిలిచింది - తెలుగు వారియర్స్
14. ఢిల్లీ స్పీకర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు - రాంనివాస్‌గోయల్
15. హెపటైటిస్ - సి తయారీకి పేటెంట్ సంస్థ గిలీడ్ సైన్సెస్.. హైదరాబాద్‌కు చెందిన ఏ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది - నాట్కో ఫార్మా
16. మారిషస్‌కు అందించనున్న భారత స్వదేశీ తయారీ నిఘానౌక పేరేమి - బరాకుడా
17. 2015 ఫిబ్రవరిలో 'వరల్డ్ ఇన్నోవేషన్ సమిట్ ఫర్ హెల్త్ సదస్సును ఎక్కడ నిర్వహించారు - దోహా
18. కేరళలోని ఏ గ్రామంలో ఇటీవల ఉల్కాపాతం రాలింది - పాలక్కడ్
19. 2015 మార్చి 14న లండన్ పార్లమెంట్ స్క్వేర్ లో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు - డేవిడ్ కామరూన్
20. కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారం ఎవరికి లభించింది - ఆర్.శాంతకుమారి
21. 2014-15 ఆర్థిక సర్వే ప్రకారం దేశంలో ఆర్థికాభివృద్ధి శాతం ఎంత - 7.4శాతం
22. హైదరాబాద్ వేదికగా జరగనున్న 'ప్రపంచ ఐటి సదస్సు-2018కి ప్రభుత్వం ఎన్ని కోట్లు విడుదల చేసింది- 3.26కోట్లు
23. బులిటన్ ఆఫ్ అటామిక్ సైంటిస్ట్ డేటా ప్రకారం అత్యధికంగా 4,804 అణ్వాయుధాలు ఉన్న దేశం అమెరికా. అయితే భారత్‌కు ఉన్న అణ్వాయుధాల సంఖ్య ఎంత - 120
24. ఇటీవల మరణించిన జర్నలిస్ట్ వినోద్‌మెహతా ఆత్మకథ - లక్నోబాయ్
25. ఇటీవల ఏ రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో విద్యార్థులకు సూర్య నమస్కారాలు, యోగా, ధ్యానాన్ని తప్పనిసరి చేస్తూ అక్కడి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతీసుకుంది ? - రాజస్థాన్
26. 2014-15 ఆర్థిక సర్వే ప్రకారం దేశంలో ద్రవ్యలోటు అంచనా ఎంత శాతం - 4.1శాతం
27. 2015 మొబైల్ వరల్డ్ కాంగ్రెస్‌ను ఎక్కడ నిర్వహించనున్నారు - స్పెయిన్‌లోని బార్సిలోనా
28. ఈ-పిడిఎస్‌ను పటిష్టంగా అమలుచేసినందుకు 'డిజిటల్ భారత్ సమ్మిట్ అవార్డుకు ఎంపికైన రాష్ట్రం- తెలంగాణ
29. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు ఇటీవల డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు - ఇంజేటి శ్రీనివాస్
30. తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడు ఎవరు - కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
31. శాస్త్ర సాంకేతిక, పశు సంవర్ధక శాఖల కేటాయింపునకు నిరసనగా ప్రభుత్వంలో చేరని పీపుల్స్ కాన్ఫరెన్స్ నేత - సజ్జాదిలోన్

32. ప్రపంచంలోనే తొలిసారిగా ఏ దేశంలో జంతువుల కోసం విమానాశ్రయంలో టెర్మినల్ నిర్మాణాన్ని ఇటీవల ప్రారంభించారు - అమెరికా
33. 50లక్షల డాలర్ల విలువైన 'మో ఇబ్రహీం ఆఫ్రికా లీడర్‌షిప్' అవార్డు గెల్చుకొన్న 'హిఫెకెఫిన్యు పోహంబ' ఏ దేశ అధ్యక్షుడు - నమీబియా
34. సోలార్ విమానం ఇంపల్స్-2 ప్రపంచయాత్రలో భాగంగా భారత్‌లోని ఏ నగరాన్ని చేరుకుంది - అహ్మదాబాద్
35. ప్రపంచంలోని అతి పలుచని సిలికాన్ పదార్థమైన సిలిసీన్‌తో ఇటీవల ఏ విశ్వవిద్యాలయ పరిశోధకులు తొలి ట్రాన్సిస్టర్‌ను రూపొందించారు - టెక్సాస్
36. ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ విజేత - కరోలినామారిన్
37. 2015 మార్చి 12న రాజ్యసభ ఆమోదించిన బీమా సవరణ బిల్లు ప్రకారం బీమారంగంలో విదేశీ పెట్టుబడులు ఎంత శాతం పెరిగాయి - 26 నుండి 49 శాతం
38. పోలీస్‌శాఖ పత్రిక 'తెలంగాణ సురక్ష సంపాదకుడిగా ఎవరిని నియమించారు - అనురాగ్ శర్మ
39. ఇటీవల గుండె మార్పిడి ఆపరేషన్‌నున ఏ నగరంలో విజయవంతంగా నిర్వహించారు - హైదరాబాద్
40. తెలంగాణలోని బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఒక్కొక్కరికి నెలకు ఎంత మొత్తాన్ని ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది - 1000రూ॥లు
41. 2015 క్రికెట్ వరల్డ్‌కప్‌లో వరుసగా 4సెంచరాలు చేసి రికార్డు నెలకొల్పినవారు - కుమార సంగక్కర
42. 2015 మార్చి 11న విశ్వాస పరీక్షలో నెగ్గిన బీహార్ ముఖ్యమంత్రి ఎవరు - నితీష్‌కుమార్
43. తెలంగాణ రాష్ట్ర ఎస్.టి.కమిషన్ నూతన ఛైర్మన్ - చెల్లప్ప
44. భారత్-నేపాల్ మధ్య ఇటీవల నిర్వహించిన సంయుక్త సైనిక విన్యాసాలు - సూర్యకిరణ్-7
45. దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థ బాబా అణు పరిశోధన కేంద్రం ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లాలో నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఇటీవల నిర్ణయించింది - విశాఖపట్నం
46. ఇఎస్‌పిఎన్ క్రికెట్ ఇన్ఫో ప్రకటించిన అత్యుత్తమ క్రికెటర్ అవార్డు పొందినవారు - వివ్ రిచర్డ్స్
47. భూసేకరణ బిల్లు వివాదం అయిన నేపథ్యంలో ప్రధాని మోడీ 'మన్‌కీబాత్' రేడియో కార్యక్రమాన్ని ఏ రోజున రైతులతో నిర్వహించనున్నారు - మార్చి 22
48. తెలంగాణ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ అధ్యయనానికి ఏర్పాటు చేసిన కమిటీకి సారథ్యం వహిస్తోంది ఎవరు - ఎం.జి.గోపాల్
49. రెండు లక్షల ప్రమాద బీమా కల్పించే 'ప్రధానమంత్రి సురక్షా బీమా'కు ఏడాదికి ఎంత ప్రీమియం చెల్లించాలి - 12రూ॥లు
50. పాకిస్థాన్ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మక సాహస పతకమైన 'తంగ-ఐ-షుజాత్' ను ఎవరికి ప్రకటించింది - పాకిస్థాన్‌లోని పెషావర్ సమీపంలో సైనిక పాఠశాలపై జరిగిన బాంబు దాడిలో చనిపోయిన 145మంది విద్యార్థులకు
51. రోటావైరస్ నియంత్రణకు ప్రవేశపెట్టిన రోటావాక్ వ్యాక్సిన్ ఏ వ్యాధిని నివారిస్తుంది - డయేరియా
52. తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ కొత్త కమిషన్ ఎవరు - కె.ఆర్.ఆనంద్
53. ప్రతిష్టాత్మక 'పుల్‌బ్రైట్-నెహ్రూ డిస్టింగ్విష్డ్ ప్రోగ్రాం' ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు - రాహుల్‌జిందాల్
54. మిషన్ కాకతీయను నిజామాబాద్ జిల్లా సదాశివనగర్ పాత చెరువు వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ రోజున ప్రారంభించారు - మార్చి 12
55. 2022లో కామన్వెల్త్ క్రీడలు దక్షిణాఫ్రికాలోని ఏ నగరంలో జరగనున్నాయి - దర్బన్ నగరంలో
56. 2015 ప్రపంచకప్ క్రికెట్ విజేత - ఆస్ట్రేలియా
57. ఆస్ట్రేలియా ఫైనల్లో ఎవరిపై విజయం సాధించింది - న్యూజిలాండ్
58. ఆస్ట్రేలియా వన్డే ప్రపంచకప్ సాధించడం ఇది ఎన్నవసారి - ఐదవసారి
59. ఇటీవల రాజీనామా చేసిన బాంబే ఐఐటీ గవర్నర్ల బోర్డు ఛైర్మన్ - అనిల్ కకోద్కర్
60. గ్రామీణ పట్టణ పేదరిక నిర్మూలనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త సంస్థ- ఎపి మహిళ సాధికారత సంస్థ
61. విశాఖపట్నం జిల్లా అచ్యుతాపురం మండలం పుడి వద్ద పరిశ్రమ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్‌తో ఏ సంస్థ ఎంఒయు కుదుర్చుకుంది - ఏషియన్ పెయింట్స్
62. బ్రెయిన్‌డెడ్‌కు గుర్తై అవయవదానంతో వార్తల్లో నిలిచిన విజయవాడ వ్యక్తి ఎవరు - మణికంఠ
63. ఎపి పురపాలక శాఖమంత్రి నారాయణ ప్రకారం 2015 మార్చి 3నాటికి రాజధాని కోసం సేకరించిన భూమి ఎన్ని ఎకరాలు - 34,320

# End of Preview.

# Rest of the book can be read @

**http://kinige.com/book/Spandana+Competitions+Current+Affairs+May+2015**

* * *